ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 31.10.2025 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. మొంథా తుఫాన్ వరదల్లో మరణించిన వారి కుటుంబాలకు 5లక్షల రూపాయలు , నష్టపోయిన పంటలకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున పరిహారం అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

2. తుఫాన్ బాధితులను కార్పొరేట్ సంస్థలు ఆదుకోవాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.

3. ఉద్యోగుల బకాయిలతో పాటు పంచాయతీ రాజ్ , ఆర్అండ్ బీ శాఖల పెండింగ్ బిల్లులు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.

4. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవాలు ఘనంగా జరిగాయి.

సీఎం ఎక్స్ గ్రేషియా

మొంథా తుఫాన్ వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు 5లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లిస్తామని , పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున పరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అలాగే దెబ్బతిన్న ఇళ్లకు 15 వేల చొప్పున ఆర్థిక సహాయం చేస్తామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన అనంతరం వరంగల్ లో అధికారులతో సమీక్షించిన ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. నాలాలపై అక్రమ నిర్మాణాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. 10 రోజుల పాటు అధికారులకు సెలవులు రద్దు చేస్తున్నట్లు చెప్పారు.

BITE: రేవంత్ రెడ్డి

WGL

సీఎం ఏరియల్ సర్వే

మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో తీవ్రంగా ప్రభావితమైన ఉమ్మడి మెదక్, ఉమ్మడి వరంగల్ జిల్లాల పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

స్వయంగా పరిశీలించారు. ముందుగా ఆయా జిల్లాల పరిధిలోని ప్రభావిత ప్రాంతాలపై ఏరియల సర్వే నిర్వహించారు. అనంతరం హనుమకొండ చేరుకొని వరదలో నీట మునిగిన ప్రాంతాల్లో స్వయంగా పర్యటించారు. ప్రధానంగా సమ్మయ్య నగర్ , కాపువాడ, పోతన నగర్ లో దెబ్బతిన్న ఇళ్లు, రోడ్లను పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ , కొండ సురేఖ, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు.

PN

శ్రీధర్ బాబు

తుఫాన్ బాధిత కుటుంబాలను కార్పొరేట్ , పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు ఆదుకోవాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల్లో సహాయ పునరావాస శిబిరాలు నిర్వహించాలని పలు సంస్థలకు మంత్రి లేఖలు రాశారు. సామాజిక బాధ్యతగా నిత్యవసర వస్తువులు, ఔషధాలు, వైద్య సహాయం అందించాలని శ్రీధర్ బాబు కోరారు. ప్రభుత్వం అందించే సాయంతో పాటు ప్రైవేట్ సంస్థలు

కూడా సహకారం అందిస్తే.. వరదల్లో నష్టపోయిన వారు త్వరగా కోలుకుంటారని శ్రీధర్ బాబు అన్నారు.

PN

బకాయిలు విడుదల

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలతో పాటు పంచాయతీ రాజ్ , ఆర్‌అండ్ బీ శాఖకు సంబంధించిన పెండింగ్ బిల్లులు సుమారు వెయ్యి కోట్ల పైచిలుకు రూపాయలను ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. ఈ ఉదయం ప్రజాభవన్ లో జరిగిన సమీక్షలో ఆర్థిక శాఖ అధికారులను ఈ మేరకు ఉపముఖ్యమంత్రి ఆదేశించారు. వీటిలో ప్రభుత్వం ఉద్యోగల బకాయిలు 712 కోట్ల రూపాయలు ఉండగా.. పంచాయతీ రాజ్ , ఆర్‌అండ్ బీ శాఖలకు సంబంధించిన 320 కోట్ల రూపాయల బిల్లులు ఉన్నాయి.

PN

స్పెషల్ క్యాంపెయిన్ 5.0

కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని ఈ రోజు ఢిల్లీలోని సంచార భవన్ లో కమ్యూనికేషన్ల శాఖ నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్ 5.0 కింద పరిశుభ్రత , కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అభివృద్ధిలో పరిశుభ్రత ఒక ముఖ్యమైన భాగమని అన్నారు. 2045 నాటికి దేశ అభివృద్ధిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనికతను కూడా ఆయన హైలెట్ చేశారు.

NSD

పొన్నం రివ్యూ

హైదరాబాద్ లో కాలుష్యరహిత రవాణా సేవల్లో భాగంగా పీఎం ఈ- డ్రైవ్ కింద కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న విద్యుత్ బస్సుల నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు , మౌళిక సదుపాయాలపై రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ కు 2 వేల విద్యుత్ బస్సులు మంజూరు చేసిందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే

రాష్ట్రంలో విద్యుత్ వాహనాల ప్రోత్సాహం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న పన్ను ప్రయోజనాలను మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ బస్సుల ఆపరేషన్లు సజావుగా సాగేలా విద్యుత్ బస్సుల కంపెనీల ప్రతినిధులతో చర్చించారు.

PN

ప్రమాణ స్వీకారం:

భారత్ క్రికెట్ మాజీ కెప్టెన్ , కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అజారుద్దీన్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోని రాజభవన్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అజారుద్దీన్ చేత గవర్నర్ విష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , పలువురు మంత్రులు , ఉన్నతాధికారులు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. రాష్ట్రంలో గత ఎన్నికల తర్వాత 2023 లో ఏర్పాటయిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంలో దీనితో తొలిసారిగా మైనారిటీ కి స్థానం లభించినట్లయింది. అజారుద్దీన్ ప్రమాణ స్వీకారంతో , రేవంత్ రెడ్డి

మంత్రివర్గంలో మంత్రుల సంఖ్య 16కి పెరిగింది. కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రికి ఇంకా శాఖల కేటాయింపు జరగలేదు.

-MSL-

మహారాష్ట్ర మంత్రి:

మహారాష్ట్ర సినిమాటో గ్రఫి , సాంస్కృతిక శాఖ మంత్రి ఆశిష్ షెలార్ , తెలంగాణ రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావును ఈరోజు ఉదయం హైదరాబాద్ లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 'మరాఠా మిలిటరీ ల్యాండ్ స్కేప్స్ ఆఫ్ ఇండియా' అనే కాఫిటేబుల్ బుక్ ను మహారాష్ట్ర మంత్రి అందజేశారు. రెండు రాష్ట్రాల మధ్య సాంస్కృతి సహకారం మార్పిడి , పర్యాటక అభివృద్ధిపై ఇరువురు మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఆశిష్ షెలార్ మన రాష్ట్ర సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కూడా సమావేశం అయ్యారు. సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు ఈ సందర్భంగా ఇద్దరి మధ్య ప్రస్తావనకు వచ్చాయి.

సర్దార్

ప్రధానమంత్రి పదవిని దేశం కోసం త్యాగం చేసిన మహానుభావుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. అణచివేతను సవాల్ చేసే శక్తిని సాధించాలని సర్దార్ బోధించారన్నారు. వల్లభాయ్ పటేల్  150వ జయంతి వేడుకల్లో భాగంగా హైదరాబాద్ లోని గన్ పార్క్ లోని సర్దార్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడారు.

బైట్ - వెంకయ్య నాయుడు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ .. ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం పాలన నుంచి విముక్తి చేసిన గొప్ప రాజనీతిజ్ఞుడు సర్దార్ పటేల్ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ఆశిష్ సెల్లార్   , రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ ,  BJP  రాష్ట్ర అద్యక్షులు   N  రామచందర్ రావు ,  పలువురు పార్లమెంట్, శాసన సభ సభ్యులు నివాళులు అర్పించారు. అంతకుముందు బషీర్

బాగ్ చౌరాస్తాలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి గన్ పార్క్ వద్ద ఉన్న సర్దార్ వల్లభ్ భాయి పటేల్ విగ్రహం వరకు ఐక్యతా పరుగు నిర్వహించారు.

ఎంఎస్ఎల్, పీటీసీ హైదరాబాద్.

రన్:

సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా బీఎల్ సంతోష్ ప్రారంభించారు. మహబూబ్ నగర్ లో జరిగిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ప్రారంభించారు.

PTC, గద్వాల

దక్షిణ మధ్య రైల్వే

జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని రైల్వే క్రీడా ప్రాంగణంలో రన్ ఫర్

యూనిటీ,   విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఇంటిగ్రిటీ వాకథాన్ కార్యక్రమాలను ఈరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ ముఖ్య అతిథిగా హాజరై.. రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు.

PN

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

తుపాను కారణంగా భారీ వర్షాలు       ,    వరదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు , బాధితులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ఈరోజు నల్గొండ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా చిట్యాల మార్కెట్ యార్డ్ లో రైతులతో మాట్లాడి పంటల నష్టాల గురించి తెలుసుకున్నారు. సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో కూడా ఆయన పర్యటించనున్నారు.

PN

వాతావరణం

నిన్న తూర్పు విదర్భ , దాని సమీపంలోని దక్షిణ ఛత్తీసగఢ్ ప్రాంతంలో కొనసాగుతున్న తీవ్ర అల్ప పీడనం ఉత్తర , వాయువ్య దిశలో కదిలి ఈరోజు వాయువ్య ఝార్ఖండ్ , దాని సమీపంలో కొనసాగుతోందని ప్రాంతీయ వాతావరణ విభాగం తెలియజేసింది. ఈ అల్పపీడనం ఉత్తర వాయువ్య దిశలో బీహార్ మీదుగా కదిలి బలహీనపడి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ అక్కడక్కడా ఈరోజు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రంతెలియజేసింది. వచ్చే ఐదు రోజులు ఇదే పరిస్థితి ఉంటుందని పేర్కొంది.

పీఎస్

క్రికెట్

మెల్‌బోర్న్ లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన రెండో టీ20లో ఆస్ట్రేలియా నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 13.2 ఓవర్లలో 6 వికెట్లు

కోల్పోయి 126 పరుగులు చేసింది. తొలుత టాస్ ఓడిపోయి బ్యాటింగ్ చేసిన భారత జట్టు 18.4 ఓవర్లలో 125 పరుగులకు ఆలౌటైంది.

DESK

ప్రేం సాగర్

రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ గా మంచిర్యాల శాసనసభ్యులు ప్రేంసాగర్ రావును నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు  రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు ఉత్తర్వులు జారి చేశారు. మంత్రి పదవి కోసం ఆశించిన ప్రేంసాగర్ రావుకు మంత్రి పదవి దక్కలేదు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ గా ప్రేంసాగర్ రావును నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

పీటీసీ మంచిర్యాల

తనిఖీ

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు పి.ఏ.సి.ఎస్, మందనపల్లి ఎఫ్‌పిఓ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. టంగుటూరులో రైతులు వర్షంతో కొంత ధాన్యం తడిసినా , ప్రస్తుతం ఎండలు రావడంతో మళ్లీ ఆరబెడుతున్నట్లు వివరించారు. నిబంధనల ప్రకారం తేమ శాతం వచ్చిన ధాన్యం వెంటనే కాంటాకు వేయాలని కలెక్టర్ సూచించారు. మందనపల్లిలో కేంద్రానికి వచ్చిన ధాన్యం, తేమ శాతం వచ్చిన కుప్పలు, కొనుగోలు వివరాలు, టాబ్ ఎంట్రీలు, రైతుల ఖాతాల్లో చెల్లింపులపై వివరాలు సేకరించారు. ఇప్పటి వరకు 50 మంది రైతులకు డబ్బులు జమ అయినట్లు అధికారులు తెలిపారు.

పీటీసీ యాదాద్రి

ఇందిరాగాంధీ వర్ధంతి

మాజీ ప్రధానమంత్రి , భారత రత్న ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని ఆమె విగ్రహం వద్ద ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ , మంత్రి అజారుద్దీన్ సహా పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఘనంగా నివాళులర్పించారు.

DESK

ఆస్పిరేషన్ బ్లాక్

కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని పకడ్బందీగా కొనసాగించాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభూ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమం కింద ఎంపికైన పలు బ్లాకుల కలెక్టర్లు , అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన ప్రాంతాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కూడా పాల్గొన్నారు.

PTC , NIRMAL